క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నల్లగొండ: పట్టణంలోని వివిధ కాలనీల్లో గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ ఏడీఈ ఒక ప్రకటనలో తెలిపారు. నల్లగొండలోని 11 కేవీ లైన్ పనులు జరుగుతున్న ప్రాంతాలైన పద్మావతి కాలనీ, క్రాంతినగర్ ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

రిజిస్ట్రేషన్ గడువు పెంపు

రామగిరి(నల్లగొండ): నల్లగొండలోని ఎన్జీ కాలేజీలో ఈ నెల 19, 20వ తేదీల్లో జరగనున్న వికసిత్ భారత్ యూత్ భారత్ పార్లమెంట్ రిజిస్ట్రేషన్ గడువు ఈ నెల 16 వరకు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ తెలిపారు. 18 నుంచి 25 సంవత్సరాల వయస్సు ఉన్న వారు అర్హులని తెలిపారు. మై భారత్ పోర్టల్‌లో వాట్ డస్ వికసిత్ భారత్ మీన్స్ టు యూ అనే అంశంపై ఒక్క నిమిషం వీడియో అప్‌లోడ్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.

ఎంపీడీఓగా శర్మ



ఎంపీడీఓకు మొక్క అందజేస్తున్న సిబ్బంది

నాంపల్లి : నాంపల్లి ఎంపీడీఓగా పల్లి వెంకటశ్రీరామకృష్ణశర్మ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ములుగు జిల్లా నుంచి బదిలీపై నాంపల్లికి వచ్చారు. ఇక్కడ పనిచేసిన మేరీ స్వర్ణకుమారి సిద్దిపేట జిల్లాకు బదిలీపై వెళ్లారు. బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీఓ శర్మను సిబ్బంది శాలువాతో సన్మానించారు.

ఘనంగా రథోత్సవం

నాంపల్లి : మండలంలోని టీపీ గౌరారం గ్రామంలో శ్రీ చలిదోన లక్ష్మీనర్సింహస్వామి రథోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించిన అనంతరం భక్తులు రథాన్ని లాగారు. కార్యక్రమంలో ఏండోమెంట్ ఏఓ జై రామయ్య, చైర్మన్ వట్టికోటి రవి పాల్గొన్నారు.

విక్రమ్‌కు నివాళి

చండూరు (గట్టుప్పల్) : సీపీఐ (ఎంఎల్) రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యుడు విక్రమ్(సత్తిరెడ్డి) 32వ వర్ధంతిని గట్టుప్పల్ మండల కేంద్రంలో బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) ఎన్‌డీఆర్ రాష్ట్ర కార్యదర్శి మేక వెంకటరాంరెడ్డి, ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కోమటిరెడ్డి అనంతరెడ్డి, మాదుగుల సత్తయ్య, వనం యాదయ్య, వల్లూరి మల్లేష్, మాదుగుల దాస్, కుండె సత్యనారాయణ, యాదయ్య, వెంకన్న, యాదయ్య, రాంచంద్రయ్య పాల్గొన్నారు.

రేషన్ దుకాణాల తనిఖీ

మర్రిగూడ : రేషన్ అక్రమాలను అరికట్టడానికి ప్రత్యేక దృష్టి సారించినట్లు పౌరసరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ మాచన రఘునందన్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో రేషన్ దుకాణాలను ఆయన తనిఖీ చేసి బియ్యం నిల్వలను పరిశీలించి మాట్లాడారు. ఎవరైనా రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

జూనియర్ లెక్చరర్లుగా స్కూల్ అసిస్టెంట్లు



శ్రీరాములు



సీహెచ్.లక్ష్మయ్య

చిట్యాల: మండలంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో పనిచేస్తున్న ఇద్దరు ఉపాధ్యాయులు జూనియర్ కాలేజీ లెక్చరర్లుగా ఎంపికై హైదరాబాద్‌లో బుధవారం జరిగిన కార్యక్రమంలో నియామక పత్రాలు అందుకున్నారు. నేరడ జెడ్పీహెచ్‌ఎస్‌లో పనిచేస్తున్న దాసరి శ్రీరాములు, వెలిమినేడు జెడ్పీహెచ్‌ఎస్‌లో పనిచేస్తున్న సీహెచ్.లక్ష్మయ్య జూనియర్ లెక్చరర్ ఉద్యోగాలు సాధించారు. శ్రీరాములుకు నాగార్జున సాగర్ జూనియర్ కాలేజీలో తెలుగు లెక్చరర్‌గా, లక్ష్మయ్యకు హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో జువాలజీ లెక్చరర్ పోస్టింగ్ ఇచ్చారు.

గ్రూప్-2కు ఎంపికైన పంచాయతీ కార్యదర్శులు

చిట్యాల: మండలంలోని తాళ్లవెల్లెంల గ్రామానికి చెందిన కుబిరెడ్డి చంద్రారెడ్డి సోమవారం విడుదలైన గ్రూపు-2 పరీక్ష ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 53వ ర్యాంకు సాధించారు. ఆయన ప్రస్తుతం అడవిదేవులపల్లి మండలం చంపల తండా పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. అదేవిధంగా తాళ్ళవెల్లెంల గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న గడిగ బాలరాజు రాష్ట్ర స్థాయిలో 442 ర్యాంకు సాధించి గ్రూపు-2 ఉద్యోగానికి ఎంపికయ్యారు.

ఆలయానికి విరాళం

నకిరేకల్ : మండలంలోని నోముల గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ కనకదుర్గాదేవి అమ్మవారి ఆలయానికి నకిరేకల్ మున్సిపాలిటీ రెండో వార్డు కౌన్సిలర్ రాచకొండ సునీల్ గౌడ్ రూ.లక్షా 116 విరాళాన్ని బుధవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆయన వెంట రిటైర్డు విద్యుత్ అధికారి రాచకొండ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

కరాటే శిక్షణ.. బాలికలకు రక్షణ

- ప్రభుత్వ పాఠశాలల్లో తర్ఫీదు
- ఉత్సాహంగా పాల్గొంటున్న బాలికలు



మర్రిగూడ ఆదర్శ పాఠశాలలో కరాటే శిక్షణ పొందుతున్న విద్యార్థినులు

మర్రిగూడ : ఆకతాయిల ఆగడాలను బాలికలు ఆత్మస్థైర్యంతో ఎదుర్కోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే బాలికలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కరాటే శిక్షణ ఇప్పిస్తున్నాయి. మర్రిగూడ మండలంలోని యరగండ్లపల్లి, మర్రిగూడ, దామెరభీమనపల్లి, శివన్నగూడ, ఖుదాబాక్షపల్లి హైస్కూళ్లతోపాటు కేజీబీవీ, ఆదర్శ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న 6 నుంచి 10వ తరగతి విద్యార్థినులకు ట్రైనర్ దుబ్బాక నగేష్ ఆధ్వర్యంలో కరాటే శిక్షణ ఇస్తున్నారు. జిల్లా విద్యాశాఖ నుంచి అనుభవం పొందిన విక్టరీ షోటోఖాన్ కరాటే అకాడమి ట్రైనర్ల ద్వారా 3 నెలల పాటు శిక్షణ కొనసాగనుంది.

రెండు రకాల శిక్షణలు..

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాణి లక్ష్మీబాయి ఆత్మ రక్ష, ప్రతీక్షణ్ (సెల్ఫ్ డిఫెన్స్ ప్రోగ్రామ్స్ ఫర్ గరల్స్) 2024–25 శిక్షణ మండలంలోని అన్ని హైస్కూళ్లతోపాటు కస్తూరిబా పాఠశాలలో కొనసాగింది. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎంసీ శిక్షణ మండలంలోని ఒక పాఠశాలను మాత్రమే ఎంపిక చేశారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో పీఎంసీ కరాటే శిక్షణ కొనసాగుతోంది.

బాలికలకు అవగాహన..

కరాటే శిక్షణ వల్ల ఉపయోగాలు, అవసరాల గురించి బాలికలకు వివరించి వారు చదువుతున్న పాఠశాలల్లోనే శిక్షణ అందిస్తున్నారు. విద్యతోపాటు ఆటలు, కరాటే కూడా నేర్చుకోవాలని అవగాహన కల్పించడంతో బాలికలు ఉత్సాహంగా కరాటే నేర్చుకున్నారు. ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ట్రైనర్ దుబ్బాక నగేష్ ఆధ్వర్యంలో బాలికలకు కరాటే శిక్షణ ఇస్తున్నారు. ఆపద సమయంలో ఆత్మరక్షణ, మెళకువలు, ఏకాగ్రత, పట్టుదల పెరిగేలా తీర్చిదిద్దుతున్నారు. అందుకుగాను ప్రభుత్వం శిక్షణ కాలం మొత్తానికి పాఠశాలకు రూ.15 వేలు చెల్లించనుంది.

ఉత్సాహంగా నేర్చుకుంటున్నాం



విద్యార్థినుల్లో ఆత్మస్థైర్యం నింపేందుకు పాఠశాలల్లోనే కరాటే శిక్షణ ఇవ్వడం సంతోషంగా ఉంది. శిక్షణలో ఉత్సాహంగా పాల్గొంటూ కరాటే నేర్చుకుంటున్నాం. ఆపద సంభవించినప్పుడు మమ్మల్ని మేము ఎలా రక్షించుకోవాలో కరాటే శిక్షణ ద్వారా నేర్చుకుంటున్నాం.

–అయిలి కీర్తన, 8వ తరగతి విద్యార్థిని, ఆదర్శ పాఠశాల

బాలికలకు ధీమా వస్తుంది



బాలికలకు కరాటే శిక్షణ ఆత్మస్థైర్యాన్ని కలిగిస్తుంది. చిన్నతనం నుంచే కరాటే నేర్చుకుంటే ఆత్మరక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ఎలాంటి ఘటనలైనా ఎదుర్కొంటామనే ధీమా బాలికలకు వస్తుంది.

–దుబ్బాక నగేష్, కరాటే ట్రైనర్

సలహాలు, సూచనలు ఇస్తున్నాం



పాఠశాలల పీఈటీలు, ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణలో 6 నుంచి 10వ తరగతి విద్యార్థినులకు కరాటే శిక్షణ ఇప్పిస్తున్నాం. ఎప్పటికప్పుడు శిక్షణపై ఆరా తీస్తూ సలహాలు, సూచనలు ఇస్తున్నాం.

–బిట్టు శ్రీనివాస్, ఎంఈఓ, మర్రిగూడ

ఆత్మీయ భరోసా ఇవ్వాలని సంతకాల సేకరణ



సంతకాలు సేకరిస్తున్న సీపీఎం నాయకులు

నల్లగొండ టౌన్: పట్టణ పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కోసం బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. నిధులు కేటాయించాలని కోరుతూ బుధవారం నల్లగొండ పట్టణంలోని 17వ వార్డులో ముఖ్యమంత్రికి పంపే లేఖపై సంతకాల సేకరణ చేపట్టారు. పట్టణంలో పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి రూ.12 వేలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సుకన్య, దేవకి, పార్వతమ్మ, సైదమ్మ, ఝాన్సి, రాణి, రత్నమ్మ, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పట్టణ ప్రజలకు వర్తింపజేయాలి

రామగిరి(నల్లగొండ): పట్టణాల్లో భూమి లేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింపజేసేలా బడ్జెట్లో నిధులు కేటాయించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రికి రాసే లేఖపై సీపీఎం ఆధ్వర్యంలో అర్జాలబావిలో బుధవారం సంతకాల సేకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సుకన్య, దేవకి, పార్వతమ్మ, సైదమ్మ, ఝాన్సీ, రాణి, రత్నమ్మ, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో స్వపరిపాలన దినోత్సవం



స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

చిట్యాల: మండలంలోని చిన్నకాపర్తి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, సౌమ్య విద్యామందిర్‌లో బుధవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా వ్యవహరించారు. మరికొందరు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తమ తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రఘు, ఉపాధ్యాయులు రెహనాకౌసర్, సింధు, సౌమ్య విద్యామందిర్ డైరెక్టర్ బొడిగె రవీందర్, ప్రిన్సిపాల్ బొడిగె విజయ్‌కుమార్‌గౌడ్, ఉపాధ్యాయులు బొడిగె రాణి, రుద్రారపు లావణ్య, ఈరమల్ల లాసిక, మునుకుంట్ల వేణు, స్వాతి, బెల్లంకొండ రాజేశ్వరి పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలకు బకాయిలు చెల్లించాలి

నార్కట్‌పల్లి : ఉపాధి హామీ పనులను చేస్తున్న కూలీలకు బకాయిలను తక్షణమే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నార్కట్‌పల్లి మండలం ఏనుగులదోరి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చెరుకు పెద్దులు, ఉపాధి హామీ కూలీల సంఘం గ్రామ అధ్యక్షురాలు మద్ది రాజ్యలక్ష్మి, కార్యదర్శి కవిత తదితరులున్నారు.

ఆర్టీసీలో విలీనం చేయాలి

రామగిరి(నల్లగొండ): అద్దె బస్సులను, సిబ్బందిని ఆర్టీసీలో విలీనం చేయాలని రాష్ట్ర జేఏసీ చైర్మన్, స్టేట్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఈదువు వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్లగొండ రీజియన్ జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

మునుగోడు: ప్రతిఒక్కరూ భక్తిభావం కలిగి ఉండాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. కిష్టాపురం గ్రామ శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ఉత్సవాల్లో బుధవారం ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ జాజుల అంజయ్య గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ మునుకుంట్ల కృష్ణయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు సురిగి నర్సింహగౌడ్, మాజీ సర్పంచ్ నందిపాటి రాధారమేష్, కిరణ్, భాస్కర్, బొడిగె అశోక్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



పూజలో పాల్గొన్న జాజుల శ్రీనివాస్‌గౌడ్

పీజీ అడ్మిషన్లలో ఎన్‌ఎస్‌ఎస్ రిజర్వేషన్లు పునరుద్ధరించాలి



ఉన్నత విద్యామండలి చైర్మన్‌కు మొక్క అందజేస్తున్న మద్దిలేటి పసుపుల

నల్లగొండ టూటౌన్: మహాత్మాగాంధీ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ కళాశాలల్లో ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్‌గా ఉన్న విద్యార్థులకు పీజీ అడ్మిషన్లలో గతంలో ఉన్న ప్రకారం రిజర్వేషన్లు పునరుద్ధరించాలని ఎంజీయూ జాతీయ సేవా పథకం సమన్వయకర్త డాక్టర్ మద్దిలేటి పసుపుల బుధవారం హైదరాబాద్‌లో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేశారు. దీనికి చైర్మన్ సానుకూలంగా స్పందించినట్లు మద్దిలేటి తెలిపారు. ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లకు వృత్తి నైపుణ్యాభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు తయారుచేయాలని చైర్మన్ బాలకృష్ణారెడ్డి మద్దిలేటికి సూచించారు. ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమాల నిర్వహణకు సంపూర్ణ సహకారం అందించిన వీసీ అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్ రవికి మద్దిలేటి కృతజ్ఞతలు తెలిపారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని వినతి

నకిరేకల్ : మధ్యాహ్న భోజన కార్మికులకు రావాల్సిన 8 నెలల బిల్లులు, 3 నెలల వేతనాలు విడుదల చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరుతూ మధ్యాహ్న భోజన కార్మిక యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే వేముల వీరేశంకు క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ డివిజన్ నాయకుడు వంటెపాక వెంకటేశ్వర్లు, ఆదిమళ్ల సుధీర్, ముత్తమ్మ, వసంత, సైదమ్మ, సంపూర్ణ, లత, భాగ్యమ్మ, జానమ్మ తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు అరెస్టు

కేతేపల్లి: సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ ముట్టడికి వెళ్లేందుకు సిద్ధమవుతున్న మండలంలోని గ్రామ పంచాయతీ కార్మికులను బుధవారం కేతేపల్లి పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టయినవారిలో సీఐటీయూ మండల కన్వీనర్ ఆదిమళ్ల సుధీర్, పంచాయతీ కార్మికులు జి.ఆశీర్వాదం, వెంకన్న, జ్యోతి, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

కట్టంగూర్ : అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో మండలంలోని బీఆర్‌ఎస్ మాజీ సర్పంచ్‌లను, గ్రామ పంచాయతీ వర్కర్‌లను, మాజీ వీఆర్ఏలను, దళిత నాయకులను బుధవారం ఎస్‌ఐ ఎం రవీందర్ ఆధ్వర్యంలో పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి కట్టంగూర్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో మాజీ సర్పంచ్‌లు వడ్డె సైదిరెడ్డి, పనస సైదులు, దాసరి సంజయ్, మేడి ఈదయ్య, మాతంగి యాదయ్య, మల్లికార్జున్, చిత్తలూరి జానకిరాములు ఉన్నారు.

విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలి

నల్లగొండ టూటౌన్ : రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని ఏబీవీపీ ఎంజీ యూనివర్సిటీ అధ్యక్షుడు హనుమాన్ డిమాండ్ చేశారు. బుధవారం ఎంజీయూలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత బడ్జెట్‌లో 7 శాతం నిధులు కేటాయించి వాటిని పూర్తిగా విడుదల చేయలేదన్నారు. ఈ సమావేశంలో ఏబీవీపీ నాయకులు మానేష్, రాజేష్, వెంకటేష్, విజయ్, తరుణ్, ప్రదీప్, సైదులు, భాస్కర్ పాల్గొన్నారు.

న్యాయం గెలిచింది

నకిరేకల్ : ప్రణయ్ హత్య కేసులో న్యాయం గెలిచిందని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వంటెపాక కృష్ణ అన్నారు. నకిరేకల్ సీపీఎం కార్యాలయంలో బుధవారం జరిగిన కేవీపీఎస్ సమావేశంలో ఆయన మాట్లాడారు. మరోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా ఈ తీర్పు గుణపాఠంలా మారుతుందన్నారు. ఈ సమావేశంలో సీపీఎం పట్టణ కార్యదర్శి వంటెపాక వెంకటేశ్వర్లు, నాయకులు వంగూరు వెంకన్న, పాల్వాయి నర్సింహ, భిక్షం, నాగార్జున, జమదగ్ని, విజయేందర్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



నల్లగొండ: అశోక్‌కుమార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న స్నేహితులు

నల్లగొండ: పట్టణానికి చెందిన కొత్త అశోక్‌కుమార్ ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందాడు. అశోక్‌కుమార్‌తోపాటు 2004–05 విద్యా సంవత్సరంలో డైట్ స్కూల్‌లో చదివిన స్నేహితులు బుధవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 55 వేల పోస్టల్ డిపాజిట్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ చిత్రపటానికి నివాళులర్పించారు. మృతుడి భార్య కొత్త స్వప్న,పిల్లలు రేణుశ్రీ, సౌమ్య శ్రీలను ఓదార్చి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోగరి రాంబాబు, దుబ్బ రవి, అశోక్, మహేష్, జాకటి వెంకన్న, మధు, శివ, నరేష్ తిరుమల్, ప్రేమలత, వనజ, ధనలక్ష్మి పాల్గొన్నారు.

నకిరేకల్ : పట్టణంలోని తాటికల్ రోడ్డులో నివాసం ఉంటున్న బొప్పని లింగయ్య బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. కాగా లింగయ్యతో కలిసి నకిరేకల్ జెడ్పీ హైస్కూల్‌లో 1986–87 విద్యా సంవత్సరంలో ఎస్సెస్సీ చదువుకున్న స్నేహితులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.57,747 ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో రావిరాల అశోక్, సూదిని శ్రీనివాస్‌రెడ్డి, కాటమయ్య, దండ అశోక్‌రెడ్డి, లింగాల వెంకటేశ్వర్లు, కందాల వెంకట్‌రెడ్డి, యాతాకుల కిరణ్, తిరుమలేష్, నిర్మల, నరసింహ ఉన్నారు.

అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించండి

నకిరేకల్ : ప్రజల నుంచి వచ్చి అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని నల్లగొండ ఆర్డీఓ యానాల అశోక్‌రెడ్డి సూచించారు. నకిరేకల్ తహసీల్దార్ కార్యాలయాన్ని బుధవారం ఆయన సందర్శించి రికార్డులను పరిశీలించారు. అనంతరం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ కల్యాణలక్ష్మి, షాదీముబారక్, ధరణి దరఖాస్తులు, కోర్టు నుంచి వచ్చిన ఫైల్స్ పెండింగ్‌లో పెట్టవద్దన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ జమురుద్దీన్, డిప్యూటీ తహసీల్దార్ యశ్వంత్‌రాజు, ఆర్‌ఐలు చిరంజీవి, శ్యాంసుందర్‌రెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పౌష్టికాహార కిట్లు అందజేత

నకిరేకల్ : స్థానిక ఐశ్వర్యసాయి మండపంలో బుధవారం ఆర్యజనని ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణులకు శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు పౌష్టికాహారం కిట్లను మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజిత, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి పుష్ప అందజేశారు. ట్రస్ట్ చైర్మన్ అనుపమ శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా వయోవృద్ధుల శాఖ అధికారి కృష్ణవేణి, వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య, సీడీపీఓ అనురాధ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు భవాని, సునిత, మందిర చైర్మన్ వనమా వెంకటేశ్వర్లు, కార్యదర్శి యాట మధుసూదన్‌రెడ్డి, కోనేటి వెంకన్న, స్వర్ణలత, చంద్రశేఖర్, కృష్ణ, పాల్గొన్నారు.

ఘనంగా ఐద్వా ఆవిర్భావ దినోత్సవం



నల్లగొండ టౌన్: జెండా ఆవిష్కరిస్తున్న ప్రభావతి

నల్లగొండ టౌన్: పోరాటాలతోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి అన్నారు. ఐద్వా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం దొడ్డి కొమరయ్య భవన్ వద్ద ఐద్వా జెండాను ఆమె ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1981లో ఐద్వా ఏర్పడిందన్నారు. మహిళల హక్కులు, సాధికారత కోసం ఐద్వా ఉద్యమిస్తోందన్నారు. కార్యక్రమంలో ఐద్వా పట్టణ కార్యదర్శి బూతం అరుణకుమారి, ఉమ, ఐలమ్మ ట్రస్టు కన్వీనర్ మేకల వరుణ, బొల్లేపల్లి మంజుల తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : పట్టణంలోని మూసీ రోడ్డులో బుధవారం ఐద్వా ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఐద్వా మండల అధ్యక్షురాలు బహురోజు ఇందిర, ప్రతినిధులు సోప్పని మంగమ్మ, కనుకు భారతమ్మ, వనితా, కవిత, అంజమ్మ, లలిత, లక్ష్మీ, శైలజ తదితరులు పాల్గొన్నారు.

చివరి భూములకు సాగు నీరు అందించాలి



తిప్పర్తి : సమస్యలు తెలుసుకుంటున్న ముదిరెడ్డి

తిప్పర్తి : మూసీ కుడి కాలువ ద్వారా నీటిని విడుదల చేసి చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించాలని సీపీఎం రాష్ట్ర నాయకుడు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తిప్పర్తి మండలంలోని మామిడాల, యాపలగూడెం, ఎల్లమ్మగూడెం, గోదోరిగూడెం గ్రామాల్లో సీపీఎం ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై పోరుబాట కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు గణేశ్, ఆకిటి లింగయ్య, పోకల శశిధర్, గండమల్ల యాదగిరి, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో సమస్యలపై సర్వే

చిట్యాల: మండలంలోని పిట్టంపల్లి, వనిపాకల, ఆరేగూడెం, వెంకటాపురం గ్రామాల్లో సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ, అర్రూరి శ్రీను, మాజీ ఉప సర్పంచ్ మెట్టు పరమేష్, మెట్టు చంద్రయ్య, మెట్టు మల్లేష్, గుడిసె లక్ష్మీనారాయణ, గునగంటి కృష్ణయ్య బలరాం పాల్గొన్నారు.

సీసీ రోడ్లు, డ్రెయినేజీలు నిర్మించాలి

నాంపల్లి : గ్రామాల్లో సీసీరోడ్లు, డ్రెయినేజీలు నిర్మించాలని సీపీఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని పస్నూర్ గ్రామంలో సీపీఎం కార్యకర్తలతో కలిసి పోరుబాటలో భాగంగా గ్రామంలోని వీధులను పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో వాసిపాక ముత్తిలింగం, కొమ్ము లక్ష్మయ్య, రాములు, ముఖేష్, శ్రీను, వెంకటయ్య, భిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు



నల్లగొండ టౌన్: దీక్షలో పాల్గొన్న నాయకులు

నల్లగొండ టౌన్: ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం అమలయ్యే వరకు ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలని ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇరిగి శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కలెక్టరేట్ వద్ద ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన దీక్షలో వారు మాట్లాడారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చట్టంపై సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నానంటూ మాదిగ ఉపకులాలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఈ దీక్షలో కూరపాటి కమలమ్మ, కొమిరె స్వామి, బొజ్జ దేవయ్య, తరి ఏడుకొండలు, రణబీర్, వెంకన్న, చింత శివశంకర్, జయకుమార్, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారం: ఎస్సీ వర్గీకరణ చట్టం అమలయ్యే వరకు గ్రూప్స్ పరీక్షల ఫలితాలతోపాటూ అన్ని ఉద్యోగ పరీక్ష ఫలితాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు మండల కేంద్రంలో బుధవారం ప్రారంభమయ్యాయి. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోడ సునిల్ ముఖ్య అతిథిగా హాజరై దీక్షలను ప్రారంభించారు. దీక్షల్లో ఎమ్మార్పీఎస్ నాయకులు కారుపాటి అంబేద్కర్, బట్ట శ్రీను, సైదులు, బాకి వెంకటయ్య, నాగయ్య, బొడ్డు నాగరాజు, అశోక్, శ్రీకాంత్, సతీష్, తిరుమలేశ్, రఘు, జనార్దన్, మధు, నగేశ్, కిరణ్, గణేశ్, అనిల్, నర్సింహ, నరేశ్, వెంకటేశ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : ఎస్సీ వర్గీకరణ అమలు చేసేవరకు ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్స్ ఫలితాలను నిలిపివేయాలని ఎమ్మార్పీఎస్ నాయకుడు బుషిపాక నరేష్‌మాదిగ ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో రిలే దీక్షలను బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో బుషిపాక శివ, ఆక శివ, మహేష్, యాదయ్య, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

నియోజకవర్గ ప్రజల సంక్షేమమే ధ్యేయం



కంటి ఆపరేషన్ అనంతరం బస్సులో నాంపల్లికి చేరుకున్న ప్రజలు

నాంపల్లి : నియోజకవర్గ ప్రజల సంక్షేమమే మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తి రవీందర్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ శంకర కంటి ఆస్పత్రిలో వైద్యం చేయించుకున్న 56 మందిని బుధవారం నాంపల్లిలో వాహనాల్లో సురక్షితంగా వదిలారు. అనంతరం 35 మందిని మూడో విడతలో కంటి చికిత్స కోసం వాహనంలో హైదరాబాద్‌కు పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే కంటి పరీక్షలు చేయిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎరెడ్ల రఘుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, పానగంటి వెంకటయ్య, మల్గిరెడ్డి చంద్రారెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పూల యాదగిరి, బిరుదోజు యాదమ్మ, ఆంజనేయులు, నాగరాజు, కొండల్, సుదర్శన్‌చారి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

రామగిరి(నల్లగొండ): మండలంలోని దోమలపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం డీఎస్పీ శివరాంరెడ్డి స్టడీ మెటీరియల్ అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌ఐ సైదాబాబు, పీఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు, ప్రధానోపాధ్యాయుడు కొమ్ము శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్లు, పెన్నులు..

చిట్యాల: స్థానిక జెడ్పీహెచ్‌ఎస్‌లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఏడో వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు జిట్ట స్వామి బుధవారం పరీక్ష ప్యాడ్లు, పెన్నులను హెచ్‌ఎం గోగికార్ మాధవితో కలిసి అందజేశారు. అదేవిధంగా మండలంలోని గుండ్రాంపల్లి జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులకు 54వ జాతీయ భద్రత దినోత్సవం సందర్భంగా వ్యాసరచన, ఉపన్యాస, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు దొడ్ల డైరీ పరిశ్రమ సహకారంతో పరీక్ష ప్యాడ్లను ప్రధానోపాధ్యాయుడు వెంకట్‌రెడ్డి అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు శ్రీనివాసులు, వెంకట్‌రావు, అప్జల్, షరీఫ్, పద్మ, రామ్‌రెడ్డి, వెంకటరమణ, రేణుక పాల్గొన్నారు.

పంట పొలాల పరిశీలన

రామగిరి(నల్లగొండ): నల్లగొండ మండలంలోని రాములబండ గ్రామంలో బీజేపీ జిల్లా బృందం బుధవారం ఎండిన పంట పొలాలను పరిశీలించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి, గోలి మధుసూదన్‌రెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, పోతేపాక సాంబయ్య, మండల అధ్యక్షుడు అనిల్, కోశాధికారి పకీరు మోహన్‌రెడ్డి, బీజేపీ నాయకులు పెన్నింటి నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.